**Key Term**

**χάρισ**

*charis* = grace; *charismata* = graces

## పరిశుద్ధాత్మ దేవుడు లింగబేధాన్నిబట్టి వరాలిస్తాడా?

**లేదు!** లోకసంబంధమైన మనస్సు కలిగిన ప్రజలు ఇతరులకు నాయకత్వము యిచ్చు విషయములో వారియొక్క తలాంతులను జ్ఞానమును పైరూపాన్ని చూస్తారు. అయితే దేవుడు బాహ్యరూపమునుగాక అంతరంగాన్ని చూస్తాడు. మనుష్యులు వ్యక్తియొక్క వయస్సును, సామర్థ్యమును, ప్రజాదరణను, అధికారమును, బ్యాంక్‌ఖాతాను చూస్తారు.. అయితే ప్రభువు వ్యక్తియొక్క గుణలక్షణాలను చూస్తాడు.



**1సమూయేలు 16:7 సెలవిస్తున్నది:**

“అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను - అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతనిని త్రోసివేసియున్నాను. మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును”

**పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు. ఆయన ఏర్పరచుకునేవాడుగా, వరాలిచ్చువాడుగా వున్నాడు.**

ఆత్మ సంబంధమైన వరాలను ఎవరిస్తారు అని మనము కలవరపడాల్సిన పనిలేదు. ఒకవ్యక్తికి ఆత్మవరముంటే అది దేవునిద్వారా అనుగ్రహింపబడినదని అర్థము. దేవుడు తన సంఘాన్ని కట్టుటకును, ప్రపంచవ్యాప్తముగా వున్న తన పరిచర్యను ముగించుటకును ఏఏ విశ్వాసికి ఏఏ కృపావరము అవసరమో అనేది ఆయనే నిర్ణయిస్తాడు. దేవుడు తన కృపావరములను అర్హులైనవారిని గుర్తించి అనుగ్రహిస్తాడు.

**కృపావరములను గూర్చిన పట్టిక: అవి పనిచేయుతీరు మరియు ప్రజలు**

ఆత్మవరములను గూర్చిన కొన్ని పట్టికలను నూతననిబంధన తెలియచేస్తున్నది. రోమాపత్రిక 12వ అధ్యాయంలో **ఏడు** రకాల వరాల పట్టిక వున్నది. కొరంథీయులకు వ్రాస్తిన మొదటిపత్రిక 12వ అధ్యాయంలో **పదకొండు,** పేతురువ్రాసిన మొదటిపత్రిక నాల్గవ అధ్యాయంలో **రెండు** పేర్కొనబడినవి. ఈ పట్టికలలో చెప్పబడిన కృపావరాలు సహజసిద్ధమైన మానవ సామర్థ్యముతో కాక పరిశుద్ధాత్మ ద్వారా ఒక ప్రత్యేక విధానములో వాడబడేవిగా వున్నాయి. ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని కలిగించే కార్యాలను గూర్చిన మరొ పట్టిక (ఎఫెసీ. 4:11-12)లో కనబడుతుంది. వీరు సంఘానికి వరాలుగా

ఇవ్వబడ్డారు. అయితే కొద్దిమంది ఇది పరచర్యకు సంబంధించినదే గాని వరాలకు సంబంధించినది కాదని చెబుతారు. "ఆయన సంఘానికి వరముగా కొద్దిమందిని అపోస్తలులుగా…"అన్నట్లు లేఖనము తెలియచేస్తున్నది. కాబట్టి ఇక్కడ కనిపిస్తున్న సేవకులు సంఘాన్ని పరిచర్య నిమిత్తము సిద్ధపరిచే పనిని కలిగివున్నారని ఎఫెసీ 4వ అధ్యాయము తెలియచేయుచున్నది. అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, సంఘకాపరులు, ఉపదేశకులు సంఘము పరిచర్య ధర్మము జరిగించుటకు దానిని సిద్ధపరిచేవారుగా వున్నారు. స్త్రీ నాయకత్వమును గూర్చిన ఒక మంచి ఉదహరణ బైబిలులో ఏదైనా చూపించగలవా? (ఒన్-పేజర్‌ని చూడండి). సంఘక్షేమాభివృద్ధి కొరకైతేనేమి, సంఘాన్ని పరిచర్యకు సిద్ధపరచు నిమిత్తమైతేనేమి అనుగ్రహింపబడే వరాలన్నియు పరిశుద్ధాత్మ దేవుడే నిర్ణయిస్తాడు.

**చరిస్మటా = దేవుని కృపావరాలు**

దేవుని కృప (గ్రీకు పదము 'చరిస్') మానవులపట్ల ధారాళముగా పొంగి ప్రవహించేదిగా వున్నది. దేవుడు తన సంఘానికి అనుగ్రహించిన కృపావరాలలో ఆయన కనికరములు, ఆశీర్వాదాలు, కార్యసాధకశక్తివంటివి దాగివున్నాయి. స్త్రీ పురుషులు పొందుకునే దేవునికృప మన జీవిశాస్త్రపరమైనది కాదు. క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి నొందుటకై మనకందరికి కృపావరాలు ఇవ్వబడుచున్నాయి.

**"బైబిలులో స్త్రీ పురుషులకు వేరువేరు**
**కృపావరాల పట్టికలున్నట్లు ఎక్కడా చెప్పలేదు"**

**ముగింపు**

దేవుడు అంతరంగాన్ని చూసేవాడుగా వున్నాడు. ప్రతి విశ్వాసి దేవుడు అనుగ్రహించే ఆత్మవరాన్ని సంఘక్షేమాభివృద్ధి కొరకై వాడవలసినవారై వున్నారు. దేవుని బిడ్డలైన స్త్రీ పురుషులు దేవుడు వారికిచ్చిన కృపావరాలను ఆయన నామ మహిమ నిమిత్తము వాడుచున్న సమయములో, మనము వారిని ఆటంకపరిచి, దు:ఖపరిచి, తృణీకరించి దేవుని పరిశుద్ధాత్మను అగౌరపరిచేవారముగా వుండకూడదు. అట్టి హృదయాన్ని మనము కలిగివుందుము గాక!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?